# ఏకపత్నీవ్రతారంభం

మూలం:
రాయకృష్ణదాసు

అనువాదం:
శ్రీమతి అనసూయ

"హా హా" "హా హా" అంటూ పిడుగులు పడుతున్నట్టుగా అడవి అంతా మారుమ్రోగిపోతు న్నది. అడవుల్లో ఏ మారుమూలన దాగివున్నదో సింహం గర్జిస్తున్నది. ఈ గర్జనకు కొండవరుసలు ప్రతిధ్వనిస్తున్నాయి.. కొంతసేపటికి గర్జన ఆగి పోయింది. దానితోపాటు అడవిలోని కోలాహలమంతా ఒక్కసారిగా మాయమైంది. అసలే రాత్రివేళ పశువులు, పక్షులు అన్నీ గూడా గుండె బెదురుతో శ్వాస వదల డానికి కూడ భయపడుతున్నాయి. సింహం యే మూల నించో బైటికి వచ్చింది. ఒక్కసారి ఆకాశం వైపు గర్వంతో చూచింది. తర్వాత తన అఖండ రాజ్యం అడవి నలువేపులా చూపులు బరిపింది. వంకర జూలు భుజాలమీదుగా వ్రేలాడులూ మహా భయంకరంగా వుంది. గర్వంగా త్రేన్చుకుంటూ ఎదురులేని నతు వడకతో మిట్టమీదినుంచి క్రిందికి దిగుతున్నది.

ఒక్కసారి తన తోకను పైకెత్తింది. వింజామరం లాగ దానితో అటూ యిటూ విసరుకున్నది. నలు దిక్కుల కలయజూచి మరలా నడక సాగించింది. దాని నడక చప్పుడుకే ఇతర జంతువుల గుండె లవిసిపోతు న్నాయి.

ప్రక్కనే కొండపైన ఒక గుహ వుంది—అంత పెద్దది కాదు చిన్నదే. దానిలోనే ఆది మాన వుడు కాపురం చేస్తున్నాడు. కృత యుగమే యింకా ప్రారంభం కాలేదు.

గుహ ద్వారాన్ని సగం వరకు లతలు, తీగెలు కప్పి వేసినాయి..తక్కిన సగంలోంచి కనబడుతున్నాడు ఆది మానవుడు. మన పూర్వ పురుషుడు పొంది ఒడ్డు, పొడుగు, ఉక్కులాంటి శరీరం, ఎడమ చెవిలి భాగాం, కుడి చేతిలో అంబు వుంది. నడుము చుట్టూ జింక చర్మం చుట్టుకున్నాడు. చర్మంలో వుండే కాళు భుజాల మీదుగా క్రాసుబెల్టు ఆకారంలో బిగించుకున్నాడు. తక్కిన శరీరమంతా దట్టమైన వెంట్రుకలతో కప్పబడి వుంది. తలమీద జూలు నిమ్మపక్కల వ్రేలాడుతూంది. శరీరం రంగు తెలుపే కాని ఎండకు, వానకు, చలికి రాగి రంగుగా మారి పోయింది. ఒంటినిండా కాయలే. కొండలెక్కేటప్పుడు పిడి సద్దులతో కొళ్ళను పగులగొట్టి ఆయుధాలుగా చేసుకునేప్పుడు ఏర్పడ్డాయి. అడవిదున్న కొమ్ములతో విల్లు తయారు చేశాడు. దాని నరాలనే త్రాడుగా పేని వింటి నారిని కట్టాడు. ఆ నారిని లాగిలాగి కాలోలు చేతులు మహా పొడవైనాయి. విల్లున్నప్పుడు మోకా ళ్లను ముద్దు పెట్టుకుంటున్నాయి చేతులు.

ఆయన వెనుకనే నిలబడింది ఆదిమ నారి. నడుము చుట్టూ అరటి నార పట్ట, ఒక పూల గుత్తిని చెల్లా చెదరుగా నున్న వెంట్రుకల్లో అలంకరించుకున్నది. చెవులకు చిన్న చిన్న కొమ్ము ముక్కలు వ్రేలాడగట్టు కున్నది.

ఆమె మెల్ల మెల్లగా వెనకనుంచి వచ్చి తన రెండు చేతులూ పురుషుడు భుజాలమీద వేసి అతని కుడి భుజం మీద తన గడ్డాన్ని ఆనించి నిలబడింది. పురు షుని శరీరం జలదరించింది. అతడుఅన్నాడు: "చూడూ ఈ వేళ మళ్ళా వచ్చింది. నిన్ననే గాదూ గాయపరచి పంపాను."——

"అయితే పద ఈ వేళ దీనిసంగతి తేల్చి పారేద్దాం"

"ఇదిగో యిప్పుడే" పురుషుడు వింటిమీద నారిని సంధించాడు. స్త్రీ తన చెకుముకి రాతిని బల్లేన్ని గోడ మీదనుంచి తీసి సర్దుకుంటున్నది. పురుషు డది చూచి అన్నాడు—"ఏమిటది?"

"నేనుకూడా వస్తాను."

"నీ వెందుకు? నా శక్తిమీద నీకు సందేహమా"

"అబ్బే అందుకుగాదు నే నిక్కడ ఒంటరిగా వుండి ఏమి చేసేది?"

"ఇక్కడ వుండే నా ఆట చూడు. లేకపోతే నిన్ను కాపాడడం కూడ నాకొక పని"——

"ఏమిటీ యిప్పటివరకు నన్ను ఎవరు కాపాడుతూ వచ్చారు?"

"అబ్బే నిన్ను నీవు కాపాడుకొనలేవని కాదు నేనన్నది కాని——

"ఊ. చెప్పు కాని—"

"నా కెందుకో భయమేస్తు న్నది"

"ఎందుకు?"

"నీవు ఎంత సుకుమారివి"

స్త్రీ ముఖం ఎర్రబడ్డది కోపంతో కాదు సిగ్గు తో. తన అందాన్ని గురించిన పొగడ్త విన డం యిదే మొదటిసారి. ఆమె హృదయంలో ఎవరో చక్కిలి గింతలు పెట్టినట్టయింది. సిగ్గు తో అడిగింది:

"అయితే మరి నన్ను ఏమి చేయమంటావు?"

"ఇక్కడే వుండి నా ఆట చూస్తూ వుండు. ఈ ద్వారానికి ఏదైనా అడ్డు కూడా ఏర్పరచాలి. ఈ నాలుగు కాళ్ళ జంతువులు మనలాంటి రెండు కాళ్ళ జంతువుల పై పగ బూనినాయి—" "నీ వెప్పుడూ జాగ్రత్తగా వుండాలి సుమా!"

"సరేలే పోపో ఈ వేళ నీ మాటలేమిటో క్రొత్తగా వున్నాయి. నన్నేదో మోసం చేస్తున్నట్టున్నావు"

"లేదు లేదు ఈ వేళ నా మనసెందుకో నీ సుకు మార శరీరాన్ని చూచి కలవరపడుతున్నది."

"సరే నీవే పో, కాని ఈ వాకిలికి అడ్డం కూడా ఎందుకు?"

"నేను ఆమాత్రం కూడా రక్షించుకో లేనా?" అంటూ స్త్రీ నవ్వింది.

పురుషుడు బయలుదేరాడు. స్త్రీ అతని చేయి గట్టిగా పట్టుకున్నది.

"కాని చూడు! దాని నెత్తురుతో నిన్ను నేను అలంకరిస్తాను. దాని చర్మం కూడా యిక్కడికే తేవాలి సుమా!

"ఓ! తప్పకుండా. అదిగో చూడు అది బయలుదేరు తున్నది. తప్పించుకుని పోతుందేమో."

"సరే యిక త్వరగా పద."

పురుషుడు ఒక్కసారి గుండె విరచుకుంటూ కేక పెట్టినాడు. సింహం ఆ కేక విన్నది. ఒక్క క్షణంలో యిద్దరు శత్రువులు ఎదురెదురుగా నిలబడ్డారు. సింహం దూకక ముందే చెకుముకిరాయి అంబు దాని తలను చీల్చుకుంటూ దూసుకపోయింది. తన గుహ లోంచి కిలకిల మనే శబ్దం విని పురుషుని ఉత్సాహం మరీ ఎక్కువైంది.

పురుషుడు దాని నాలుగు కాళ్లను రెండు చేతులతో పట్టి బంతిలాగా పైకెత్తి తీసుకపోయి తన గుహ ద్వారం ముందు పడేసినాడు. సింహం తన గోళ్ళతో ముఖం చీల్చుకుంటూ అటు యిటు దొర్లి కొద్ది సేపటిలోనే ప్రాణాలు వదిలింది.

స్త్రీ గుహ ద్వారం నుంచి సగమే కనబడుతున్నది. తక్కిన సగం లత చాటున ఉన్నది.అక్కడ నిలబడి తన పురుషుని పరాక్రమం చూస్తూ ఆనందంతో కేక లేస్తున్నది.

ఆ నాటి నుండే స్త్రీలు యింటివి అంటిపెట్టు కుని ఉండడం ప్రారంభమైంది. ★